ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 288


పేజీలు : 5 వెల రూ. 2/-

గురువారం
20 నవంబర్ 2025

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## నేడు పదోసారి సీఎంగా నీతీశ్ ప్రమాణం



పట్నా: బిహార్ ముఖ్యమంత్రిగా జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ గురువారం పదోసారి ప్రమాణం చేయనున్నారు. బుధవారం జరిగిన ఎన్డీయే ఎమ్మెల్యేల సమావేశంలో శాసనసభాపక్ష నేతగా ఆయనను ఎన్నుకున్నారు. తాను ఎన్నిక కాగానే సీనియర్ నేతలు వెంటరాగా నీతీశ్.. గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ వద్దకు వెళ్లారు. రాజీనామా సమర్పించి.. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తనకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖను ఆయనకు అందజేశారు. నీతీశ్ రాజీనామాను ఆమోదించిన గవర్నర్.. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సూచించారు. గురువారం ఉదయం 11 గంటలకు పట్నాలోని గాంధీ మైదానంలో నీతీశ్‌తోపాటు మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్ తదితరులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

# మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి

- ఆడబిడ్డలకు పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరలు
- రెండు విడతల్లో అర్హులందరికీ పంపిణీ చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ ప్రారంభం

2 లో



కార్మికుల సమస్యలు

## పట్టించుకోని ప్రభుత్వం

- సింగరేణి భవన్ ముందు బైఠాయించిన కవిత



2 లో

# హిందూత్వమే నా శ్వాస

- తెలంగాణలో రామరాజ్యాన్ని తెచ్చేందుకు కృషి చేస్తా
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్:**
హిందూత్వమే తన శ్వాస అని.. నోటి నుంచి ఆ మాట ఆగిపోతే తన శ్వాస ఆగిపోయినట్లేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్‌లో బుధవారం నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ కమిటీ సమావేశానికి భాజపా తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హిందూత్వవాదం వల్లే 48 సీట్లు గెలిచామన్నారు. ముస్లింలు, క్రైస్తవులు అనే తేడా లేకుండా ప్రధాని మోదీ అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుంటే.. ముస్లింలు మాత్రం భాజపాకు ఓటు వేయడం లేదన్నారు. ఎన్నికలొస్తే వారంతా ఒక్కటై భాజపాకు వ్యతిరేకంగా ఓటు వేస్తున్నారని.. 80 శాతం ఉన్న హిందూ సమాజమంతా ఒక్కటవ్వాల్సిన అవసరముందన్నారు. తాను హిందూత్వ నినాదంతో గడపగడపకూ తిరుగుతూ భవిష్యత్తులో తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైజింగ్ ఫెస్టివల్ స్థానంలో తెలంగాణ డౌన్‌ఫాల్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు.

**వారు చనిపోతుంటే.. వీరు పదవులు అనుభవిస్తున్నారు..**

మావోయిస్టులు అడవుల్లో చనిపోతుంటే అర్బన్ నక్సలైట్లు పదవులను అనుభవిస్తున్నారని సంజయ్ ఆరోపించారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల బాధలు, రోదనలు అర్బన్ నక్సలైట్లకు పట్టవని పేర్కొన్నారు. మార్చి నెలాఖరులోపు మావోయిస్టులను పూర్తిగా అంతమొందించే దిశగా కేంద్రం దృష్టిసారిస్తోందని వివరించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 26వ తేదీ నుంచి సంతకాల సేకరణను చేపడతామని వివరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఓడిన చోటే గెలిచి చూపిద్దాం..

- జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం కండి: కేటీఆర్
- ప్రజా సమస్యలపై పోరాటం చేద్దాం
- పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతం
- జూబ్లీహిల్స్‌లో సింగిల్‌గా కొట్లాడినం
- కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, టీడీపీ నాలుగు పార్టీలు కలిసి వచ్చినయ్
- ఎవరూ అధైర్యపడొద్దు.. అండగా ఉంటం
- జూబ్లీహిల్స్ ఫలితాల సమీక్ష సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఉప ఎన్నికలో టెక్నికల్‌గా కాంగ్రెస్ గెలిచినా నైతిక విజయం బీఆర్ఎస్‌దే: హరీశ్‌రావు
- ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదలమని హెచ్చరిక

2 లో



# మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి



హైదరాబాద్:
తెలంగాణ సంప్రదాయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని, అవి వారి ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి పేరిట రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో మహిళాశక్తి చీరలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామాల్లో గురువారం నుంచి డిసెంబరు 9 వరకు, పట్టణాల్లో మార్చి 1 నుంచి 8 వరకు అందజేస్తామన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ వద్ద ఆమె విగ్రహానికి నివాళి అర్పించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, సీఎంవో అధికారులు శేషాద్రి, మాణిక్‌రాజ్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం నుంచి జిల్లాల్లోని కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.

ప్రతి ఆడబిడ్డా మా తోబుట్టువే

"దేశ ప్రగతి, పేదల అభ్యున్నతి కోసం ప్రాణాలర్పించిన మహనీయురాలు ఇందిరాగాంధీ. ఆమె స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రగతిని ఆకాంక్షిస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆమె జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాం. తెలంగాణలో ఆడబిడ్డలకు పుట్టింటివాళ్లు/అన్నదమ్ములు చీర–సారె పెట్టడం సంప్రదాయం. రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావిస్తున్న మా ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు చీర అందిస్తోంది. ఇప్పటికే వారిని పెట్రోల్ బంక్‌లు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా బస్సులకు యజమానులనూ చేశాం. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే బాధ్యత అప్పజెప్పాం. వీటితో మహిళా సంఘాలకు రూ.30 కోట్ల ఆదాయం సమకూరింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో రూ.534 కోట్ల పనులు చేపట్టాం. ధాన్యం కొనుగోళ్ల బాధ్యతనూ మహిళా సంఘాలకే అప్పజెప్పాం. శిల్పారామం పక్కన రూ.వందల కోట్ల విలువైన మూడు ఎకరాల విస్తీర్ణంలో ఇందిరా మహిళాశక్తి బజార్ ఏర్పాటు చేశాం. మహిళా సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలనే సంకల్పంతో అమెజాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నాం.

నియోజకవర్గానికో ప్రత్యేక అధికారి

చీరల ఉత్పత్తికి సమయం పడుతున్న కారణంగా రెండు విడతలుగా పంపిణీ చేయనున్నాం. ఈ రోజు నుంచి డిసెంబరు 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో... 2026 మార్చి 1 నుంచి 8(మహిళా దినోత్సవం) వరకు పట్టణాల్లో అందజేస్తాం. మొదటి విడతలో 65 లక్షల చీరలను పంపిణీ చేయబోతున్నాం. కార్యక్రమం పర్యవేక్షణకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమిస్తాం. అన్ని మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మహిళా సమాఖ్యలు, సంఘాలు, జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని... పండగ వాతావరణంలో పంపిణీ చేపట్టాలి. వివాదాలకు తావు లేకుండా... ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే డాటాను దగ్గర పెట్టుకొని 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు చీర అందించాలి. వారి ఆధార్, ముఖ గుర్తింపు తీసుకోవాలి. ఇందిరమ్మ చీరలను రాష్ట్రంలోని మహిళా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్‌పర్సన్లు, ఐఏఎస్ అధికారిణులు సహా అన్ని స్థాయుల అధికారిణులు ధరించాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్లుగా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలి" అని సీఎం పిలుపునిచ్చారు.

17 రంగాల్లో ప్రోత్సహిస్తున్నాం: భట్టి విక్రమార్క

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... "మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం. 17 రంగాల్లో ప్రోత్సహిస్తున్నాం. వారి గౌరవం పెంచేందుకే ప్రభుత్వం చీరల పంపిణీ చేపడుతోంది. రేషన్ కార్డున్న మహిళలందరికీ అందిస్తున్నాం" అని తెలిపారు.

రాష్ట్రంలో ఎస్‌హెచ్‌జీ ఆర్మీ: సీతక్క

మంత్రి సీతక్క మాట్లాడుతూ... "రాష్ట్రంలో ఇందిరమ్మ యూనిఫాం చీరల్లో ఎస్‌హెచ్‌జీ ఆర్మీ ఏర్పడబోతోంది. గ్రామాల్లోని ఆర్థిక, సామాజిక సమస్యలపై అది సమర శంఖం పూరిస్తుంది. ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి" అని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల మహిళా సమాఖ్యల అధ్యక్షులు మాట్లాడుతూ... చీరల రంగులు, డిజైన్లు బాగున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వాటిని మహిళా సంఘాలకు పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపారు. చీరలు సిరిసిల్లలోనే తయారవడం ఆనందంగా ఉందని సిరిసిల్ల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తెలిపారు. నాణ్యంగా ఉండడంతో మహిళలు వాటి కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. కుమురంభీం సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ... మహిళా సంఘాలకు యూనిఫాం చీరలు రావడంపై సంతోషం వ్యక్తంచేశారు. ఈ చీరలను ధరించడం ద్వారా సంఘాల మహిళలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. సభ్యురాళ్లతోపాటు సభ్యత్వం లేని మహిళలకు సైతం సంఘాల ద్వారా చీరల పంపిణీ జరగాలని సీఎం సూచించారు.

మీ పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోంది?

నారాయణపేటలో మీ సంఘం ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్ ఎలా నడుస్తోందంటూ... ఆ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతిని సీఎం రేవంత్‌రెడ్డి అడిగారు. బాగా నడుస్తోందని, నెలకు రూ.4లక్షల రాబడి వస్తోందని, వేతనాలు పోను తమకు రూ.2 లక్షలు వస్తున్నాయని ఆమె వివరించారు. నారాయణపేట స్ఫూర్తితో ఇతర జిల్లాల్లోనూ పెట్రోలు బంక్‌లు ఏర్పాటు చేస్తామన్న సీఎం... వివిధ ప్రాంతాల సంఘాలను నారాయణపేటకు తీసుకెళ్లి. వారి పనితీరు, రాబడిని ప్రత్యక్షంగా చూపించాలని కలెక్టర్లకు సూచించారు.

# కార్మికుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిని పట్టించుకోవడం లేదని, రోజురోజుకీ అక్కడి పరిస్థితులు దిగజారుతున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మెడికల్ బోర్డు ఏర్పాటుతో పాటు డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు, జాగృతి కార్యకర్తలతో కలిసి బుధవారం హైదరాబాద్ లక్డీకాపూల్ (రెడ్‌హిల్స్)లోని సింగరేణి భవన్ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికులకు ఇవ్వాల్సిన బోనస్ కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తోందన్నారు. గతంలో 1.50 లక్షలకు పైగా ఉద్యోగులుంటే ఇప్పుడు 40 వేలకు పడిపోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. గత రెండేళ్లుగా మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాంతో పోలీసులు కవితను అరెస్టు చేసి నాంపల్లి ఠాణాకు తరలించారు.

# ఓడిన చోటే గెలిచి చూపిద్దాం..

**హైదరాబాద్, నవంబర్ 19 :**
ఎకడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని, ఓడిన చోటే గెలిచి చూపిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్ స్టార్ట్ చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై ఇప్పటి నుంచే పోరాటం మొదలుపెట్టాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశం మేరకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతామని చెప్పారు. దివంగత మాగంటి గోపీనాథ్ మరణం తర్వాత ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ అండగా నిలిచిందని గుర్తుచేశారు.

గోపీనాథ్ సతీమణి సునీతమ్మ గెలుపు కోసం కేసీఆర్ నుంచి బూత్ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒకరూ కుటుంబసభ్యుల్లా పనిచేశారని ప్రశంసించారు. రేపు రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం, ఎమ్మెల్యే ఎన్నికల్లో వారు పడ్డకష్టానికి మించి తాము పనిచేస్తామని, కాలికి బలపం కట్టుకొని తిరుగుతామని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ఫలితాలు, పార్టీ బలోపేతంపై చర్చించేందుకు కేటీఆర్ అధ్యక్షతన తెలంగాణభవన్‌లో బుధవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఓటమికి గల కారణాలు, కాంగ్రెస్ దౌర్జన్యం, అరాచకాలను కార్యకర్తలు కేటీఆర్ దృష్టికి తెచ్చారు. డివిజన్ ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తల ఫీడ్‌బ్యాక్ తీసుకున్న అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ కోవర్టులను దూరం పెట్టాలనే విలువైన సలహాలు ఇచ్చారని చెప్పారు. జరిగిన తప్పులు పునరావృతం కాకుండా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. రాకేశ్ వద్దకు ఎలా వెళ్లామో అలాగే అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శ్రీనగర్ కాలనీలోని ఆఫీసును కూడా యాక్టివ్‌లో ఉంచాలని సూచించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ఓటమికి గల కారణాలు, కాంగ్రెస్ చేసిన దౌర్జన్యం, అరాచకాలను కార్యకర్తలు మా దృష్టికి తెచ్చింద్రు. డివిజన్ ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తల ఫీడ్‌బ్యాక్ తీసుకున్నం. కోవర్టులను దూరం పెట్టాలనే విలువైన సలహాలు ఇచ్చింద్రు. జరిగిన తప్పులు పునరావృతం కాకుండా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం.

రాయించిన ఓట్లతో కాంగ్రెస్ గెలుపు

జూబ్లీహిల్స్‌లో కొన్ని రాయించిన ఓట్లు, కొన్ని వేయించిన ఓట్లు, కొన్ని కొనుక్కున్న ఓట్లతోనే కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, టీడీపీ ఇలా నాలుగు పార్టీలు కలిసి వచ్చి అక్రమాలకు పాల్పడినా బీఆర్ఎస్ సింగిల్‌గా కొట్లాడిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు కర్ణాటక నుంచి మనుషులను తెచ్చి దొంగ ఓట్లు వేయించుకున్నారని, షేక్‌పేట, ఎర్రగడ్డ వంటి ప్రాంతాల్లో రిగ్గింగ్ చేశారని విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని, డబ్బు, మద్యం పంచి గెలిచారని, ఇది నైతిక గెలుపు కాదని మండిపడ్డారు. వ్యక్తిగత విషాదంలో ఉన్నా హరీశ్‌రావు పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. తన అన్న చనిపోయినా అంత్యక్రియలు ముగించుకొని సాయంత్రానికే వచ్చి ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉన్నదని చెప్పారు. ఆ వెంటనే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని 407 బూత్‌లలో ఒకో బూత్‌కు 10 మంది చొప్పున, మొత్తం 4,070 మందితో పటిష్టమైన సైన్యాన్ని నిర్మించుకోవాలని సూచించారు.

జీహెచ్ఎంసీ ఎన్నికలకు బయటివారు రారని, అందుకు అనుగుణంగా కార్యకర్తలను సిద్ధంచేసుకోవాలని కోరారు. గతంలో నష్టపోయిన చోటే తిరిగి బలాన్ని పుంజుకోవాలని చెప్పారు. ప్రజా సమస్యలపై ఇప్పటి నుంచే పోరాటం మొదలుపెట్టాలని, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే ప్లాన్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్, పార్టీ కార్యాలయాలు కార్యకర్తలకు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని, ఏ కష్టం వచ్చినా పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

జూబ్లీహిల్స్‌లో కొన్ని రాయించిన ఓట్లు, కొన్ని వేయించిన ఓట్లు, కొన్ని కొనుకున్న ఓట్లతోనే కాంగ్రెస్ గెలిచింది. మనం సింగిల్‌గా కొట్లాడినం. కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, టీడీపీ ఇలా నాలుగు పార్టీలు కలిసి వచ్చి అక్రమాలకు పాల్పడ్డయి. కర్ణాటక నుంచి మనుషులను తెచ్చి దొంగ ఓట్లు వేయించుకున్నరు. షేక్‌పేట, ఎర్రగడ్డ వంటి ప్రాంతాల్లో రిగ్గింగ్ చేసింద్రు. పోలీసులను అడ్డం పెట్టుకొని డబ్బు, మద్యం పంచి గెలిచింద్రు. ఇది నైతిక గెలుపు కాదు.

అధైర్యపడాల్సిన అవసరం లేదు: హరీశ్‌రావు

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలపై బీఆర్ఎస్ నాయకులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పోరాటస్ఫూర్తితో పనిచేసిన కార్యకర్తలదే నైతిక విజయమని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో 18,000 ఓట్లు మాత్రమే వచ్చిన జూబ్లీహిల్స్‌లో, ఈ ఉప ఎన్నికలో 75,000 ఓట్లు సాధించడం కార్యకర్తల కృషికి నిదర్శనమని చెప్పారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం సాంకేతికంగా గెలిచి ఉండవచ్చని, కానీ నైతిక విజయం మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి సునీతమ్మదేనని స్పష్టంచేశారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని గుర్తించిన కాంగ్రెస్.. చివరి నిమిషంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిందని గుర్తుచేశారు.

ఇది బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని చెప్పారు. యూసుఫ్‌గూడ బెటాలియన్ సిబ్బందికి పోలింగ్‌కు రెండో రోజుల ముందు బకాయిలు చెల్లించారని, మిగతా బెటాలియన్లకు ఇవ్వలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, ఎంఐఎం కలిసి పని చేశాయని విమర్శించారు. అప్పడప్పుడూ అనైతికం, అధర్మం కూడా గెలుస్తాయని, అంతిమ విజయం ధర్మానిదేనని స్పష్టంచేశారు. దుబ్బాక, హుజూరాబాద్ ఎన్నికల్లోనూ తాతాలికంగా ఓటమి ఎదురైనా, ఆ తర్వాత జరిగిన పరిణామాలు గెలుపును అందించాయని గుర్తుచేశారు. త్వరలోనే కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తారని, పార్టీ శ్రేణులను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

కేటీఆర్, తలసాని శ్రీనివాస్ సహా తామంతా కార్యకర్తలకు కుటుంబసభ్యులుగా అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికల కోసం కలిసి పనిచేసి మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, వివేకానందగౌడ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, పీ విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ నేత మాగంటి సునీతా గోపీనాథ్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, నాయకులు సోహైల్, ఎంఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి సేవలు మరువలేనివి...

కెపిహెచ్బిలో జనసేన ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :




వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు జనసేన పార్టీ తెలంగాణ వీర మహిళ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కుకట్ పల్లి కెపిహెచ్బి ఫిఫ్త్ ఫేజ్ జనసేన పార్టీ రాష్ట కార్యాలయంలో వీర మహిళలు ఝాన్సీ లక్ష్మిభాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరమహిళ విభాగం చైర్మన్ మండపాక కావ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాగ్యలక్ష్మి, పద్మజ, ముంతాజ్, శిరీష, దీపికా, శ్రావణి, రేవతి, జన సైనికులు ,వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశానికి హాజరైన సల్ల శ్రీనివాస్ యాదవ్..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు ఇన్చార్జి లతో బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్ లొ బుధవారం మర్యాదపూర్వక సమావేశం ఏర్పాటు చేశారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ హాజరయ్యారు ఈ కార్యక్రమానికి డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సల్ల శ్రీనివాస్ యాదవ్, పూడి రవి కళ్యాణ్, శంకర్, తో పాటు మధు, నాగేశ్వరరావు, పాల్గొని కేటీఆర్ ప్రసంగాన్ని చివరి వరకు విని, కార్యక్రమంలో భాగమయ్యారు.

## తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న కార్పోరేటర్ దేదీప్య, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్


ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్యనాయకులు ఇన్చార్జిలతో బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లొ బుధవారం మర్యాదపూర్వక సమావేశం ఏర్పాటు చేశారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగల్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు తో పాటు సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గ కంటెస్టె డ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ హాజరయ్యారు మహేష్ యాదవ్ తో పాటు డివిజన్ కు సంబంధించిన ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కేటీఆర్ ప్రసంగాన్ని చివరి వరకు విని, కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్, శ్యామ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## బడా గణేష్ వద్ద ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు అభినందన సభ ఏర్పాటుచేసిన నంద కిషోర్ యాదవ్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని ఖైరతాబాద్ బడా గణేష్ చౌరస్తాలో నందకిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సభకు జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ పాల్గొన్నారు నవీన్ యాదవ్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు నందకిషోర్ యాదవ్. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ ఇంత మంచి అభినందన సభను ఏర్పాటు చేసిన నందకిషోర్ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఖైరతాబాద్ గణేష్ ని మొక్కిన రెండు రోజులకే టికెట్ రావడం సంతోషాన్ని కలిగించింది.. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇది మొదటి సన్మాన సభ కావడం, నా గెలుపు కోసం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కష్టపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.అని అన్నారు ఖచ్చితంగా మీ అందరికీ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయరెడ్డి సహకారం తోపాటు నా సహకారం కూడా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు.. అభిమానులు..పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎబివిపి ఓయూ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఝాన్సీ రాణి లక్ష్మీబాయి 197వ జయంతి కార్యక్రమం

ఏఎం న్యూస్ ఓయూ:
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో, ఇంజినీరింగ్ కళాశాలలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి జయంతి సందర్భంగా స్త్రీశక్తి దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ ఝాన్సీ రాణి లక్ష్మీబాయి పేరు వినగానే భుజంపై బిడ్డను ధరించి, చేతిలో కత్తితో గుర్రంపై సవారీ చేస్తూ యుద్ధ భూమిలో శత్రువులను చెండాడుతున్న వీరనారి నే గుర్తుకు వస్తుంది. ఆంగ్లేయుల దోపిడీలు, దౌర్జన్యాలకు చరమగీతం పాడిన మహావీరురాలు లక్ష్మీబాయి. కేవలం 17 ఏళ్లకే వివాహం, నాలుగు నెలల్లో బిడ్డ మరణం, కొద్ది రోజుల్లో భర్తను కోల్పోయినా, ఆమె వెనుకడుగు వేయలేదు. ఈ పరిస్థితిని ఉపయోగించుకొని ఆంగ్లేయులు ఝాన్సీ రాజ్యాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించినా, వందలాదిమంది సైనికులు వచ్చినా, రాణి లక్ష్మీబాయి ధైర్యంగా ఎదురొడ్డి పోరాడింది. తన భర్త చెప్పిన 'నేను నిన్ను ప్రేమించడానికి ముందు నా దేశ ప్రజలను ప్రేమించాను' అన్న మాటలను హృదయంలో నిలుపుకొని దేశ



ధర్మం కోసం యుద్ధభూమిలో నిలబడింది. ఒక స్త్రీ అయినప్పటికీ ఎక్కడా భయపడకుండా, వెనుకడుగు వేయకుండా, వెన్ను చూపకుండా, యుద్ధరంగంలో ఆంగ్లేయులకు ఎదురెళ్తూ చివరి శ్వాస వరకు యుద్ధభూమిలో నిలబడి వీరమరణం పొందింది. అందుకే విద్యార్థి మిత్రులారా నారి శక్తికి ప్రతిరూపమైన ఝాన్సీ రాణి లక్ష్మీబాయిని మనమందరం ఆదర్శంగా తీసుకోవాలి. అమ్మాయిలు ఇలాంటి వీరనారులను తమ ముందున్న మార్గదర్శకులుగా చేసుకొని, ఎక్కడా వెనుకడుగు లేకుండా, ఎవరికీ భయపడకుండా, దేశం గర్వపడేలా ముందుకు సాగాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ అలివేలు రాజు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ శేఖర్, మోక్షిత్, భార్గవ్, అజయ్, అకిరానంద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఒకేరోజు రెండు సమస్యలు పరిష్కరింపజేసిన

## యాదవ సంఘం అధ్యక్షుడు బి. రాజేష్ యాదవ్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
యూసుఫ్ గూడా డివిజన్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం) పరిధిలోని లక్ష్మీనరసింహనగర్ (ఎల్ నగర్ లోని) 8-3-234/388 ఇంటి వద్ద పొంగుతున్న డ్రైనేజీ గురించి స్థానికురాలైన బంగారు పద్మ ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాదవ సంఘం అధ్యక్షుడు, మనసున్న మనిషి,బోడి రాజేష్ యాదవ్‌కి తెలపగా, రాజేష్ యాదవ్ సమస్య ఉన్న ప్రాంతానికి వచ్చి పరిశీలించి వెంటనే సంబంధిత అధికారి అయిన జలమండలి



మేనేజర్ శ్యామ్‌కి చరవాణి ద్వారా తెలిపి పరిష్కరించాలని కోరారు. బి.రాజేష్ యాదవ్ చేసిన ఫోన్‌కి స్పందించి వెంటనే సిబ్బంది ని పంపించి పరమతులు చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సమస్య పరిష్కరించిన కొద్ది గంటల్లోనే రాజేష్ యాదవ్ దగ్గరికి స్థానికుడు, యూత్ లో మంచిపట్టున మహేష్ (లీడర్ మల్లేష్ కొడుకు ) తన గల్లీలో ఉన్న వైర్లు గురించిన సమస్య తెలిపారు వెంటనే సంబంధిత అధికారులకు తెలిపి సమస్యను పరిష్కరించాలి కోరారు రాజేష్ యాదవ్ విన్నపం మేరకు సిబ్బందిని పంపించి సమస్యను వారిచే పరిష్కరింపజేశారు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ గెలిచిన నాలుగు రోజులకే బస్తీలోని ముఖ్య సమస్యలు అధికారులకు వివరించి పరిష్కరించడంలో తనవంతు పాత్ర పోషించి బస్తీ వాసుల కు ఒక అన్నా ల ముందుకు వెళ్తున్నారు రాజేష్ యాదవ్. ఓకె రోజు ( బుధవారం )రెండు సమస్యలను అధికారుల చే పరిష్కరింపజేసి, బస్తీ సమస్యల పరిష్కార ధ్యేయం గా ముందుకు వెళ్తున్నారు రాజేష్ యాదవ్.

## ఉక్కుమనిషి పేదల పెన్నిధి స్వర్గీయ ఇందిరాగాంధీ దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివి..

### టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరా గాంధీ దేశ ప్రజలకు చేసినసేవలు మరువలేనివని టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు కూకట్పల్లిలో బుధవారం ఘనంగా జరిగాయి. టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలానగర్ డివిజన్ లో శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరై పూల మాల చేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 సంవత్సరం భారతదేశంలోని అలహాబాద్ లో



జన్మించార నీ చిన్నతనంలోనే తన తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ సహకారంతో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించి తనదైన ముద్ర వేసారు అన్నారు. ఆమె బలమైన దృఢ సంకల్పం కలిగిన నాయకురాలు జాతీయ కాంగ్రెస్ పార్టి తరపున ఆమె న్యాయకత్వంలో దేశ ప్రధాన మంత్రి పదవి లో ఉన్నప్పుడు బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఆమె పోషించిన పాత్ర వంటి ముఖ్యమైన సంఘటనలు కోకొల్లలన్నారు. 1984 అక్టోబర్ 31 న ఆమె హత్యకు గురయ్యే వరకు దేశ చరిత్ర అత్యంత ప్రభావ వంతమైన నాయకులలో ఒకరిగా భారతదేశ భవిష్యత్తు ను రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు అన్నారు. దేశ ప్రజల మనసులో ఇప్పటికి ఎప్పటికి శాశ్వతంగ నిలిచి పోయారని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, తూము ఎల్లారావు, ఎల్లేష్ యాదవ్, సంధ్య, పులి శివ, శివ చౌదరి, సప్పిడి భాస్కర్, కృష్ణ రాజపుత్, సునీల్ యాదవ్, మధు సుధన్ నర్సింహా యాదవ్, ఎండీ చున్ను పాషా, మల్లేష్ యాదవ్, తూము కొండల్, జోజమ్మ, బండి సుధ, రజిత, మాధురి, కర్రేమ్మ, మస్తాన్, మైసయ్య యాదవ్, ఎండీ నయీమ్, తూము సచిన్, తోట రాజు,హరీష్ రాయపాటి, సప్పిడి వినీత్, హరిప్రసాద్, భరత్, శివగౌడ్, మోహన్‌రావు, పాల్గొన్నారు.

## మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి స్వర్గీయ ఇందిరాగాంధీకి నివాళులర్పించిన కార్పొరేటర్ దొడ్ల...

ఏ ఎమ్ న్యూస్ శేర్లింగంపల్లి :



దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కార్పొరేటర్లతో కలిసి అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాజీ ప్రధాని దివంగత ఇంద్ర గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ కుమార్‌ను కలిసిన డాక్టర్ సత్యం శ్రీరంగం...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
ఒడిశా వ్యవహారాల, ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ్ కుమార్ నియమితులైన సందర్భంగా టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలుతెలియజేశారు. ఏఐసీసీ కార్యదర్శిగా ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియమితులైన జెట్టి కుసుమ్ కుమార్ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మీ నిరంతర సేవ, క్రమశిక్షణ, మరియు పార్టీపట్ల ఉన్న నిబద్ధత ఈ ప్రతిష్టాత్మక పదవిని అందుకోడానికి కారణమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి....

### ముఖ్యమంత్రి సహాయనిది అందజేసిన బండి రమేష్....

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :
పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని దిల్ కుష్ నగర్, బాలనగర్ డివిజన్ కి చెందిన డి రమేష్ నాంచార్య దాసికి



60 వేల రూపాయల చెక్కు ఈశ్వరమ్మ భూపతికి 60 వేల రూపాయల చెక్కులు మంజూరైనాయి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ ఒక లక్ష 20 వేల రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బుధవారం కూకట్పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, సప్పిడి భాస్కర్, అయాజ్ ,సుధాకర్, అలీ గోపాల్ చౌదరి ,శివా చౌదరి ,రంగారావు ,హరిప్రసాద్, యాదయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓయూ అభివృద్ధి పై ముఖ్యమంత్రి హామీ నిలబెట్టుకోవాలి

– జార్జిరెడ్డి పి డి ఎస్ యు...
– ఓయూలో విద్యార్థుల భారీ ర్యాలీ

ఏ ఎం న్యూస్ ఓయూ:
ఓయూ స్టూడెంట్ ఎజెండాను అమలు చేయాలని, ముఖ్యమంత్రి డిసెంబర్ పర్యటనలో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో సైన్స్ కాలేజ్ నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు భారీ స్టూడెంట్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి (ఓయూ ప్రెసిడెంట్)లు మాట్లాడుతూ తెలంగాణలోనే ప్రఖ్యాత ప్రభుత్వ విశ్వవిద్యాలమైన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు సమస్యల సుడిగుండంలో చిక్కుకు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఓయూ విద్యార్థుల సమస్యలు మాత్రం తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించి ఇచ్చిన హామీ ప్రకారం ఓయూ అభివృద్ధి విద్యార్థుల కేంద్రంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ క్షేత్ర స్థాయి లో సమస్యల పై అధ్యయనం చేసి స్టూడెంట్ ఎజెండా రూపొందించిందని, దానిని అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా ఓయూ విద్యార్థులు నెల నెల ఫీజులు చెల్లించి మెస్ కొన్నుకునే దుస్థితి మారకపోవడం దారుణమని అన్నారు. తక్షణమే ఓయూ లో మెస్ డిపాజిట్ల పేరుతో ముందస్తు ఫీజులు వసూలు చేసే పద్ధతిని రద్దు చేసి, విద్యార్థులకు ఉచిత




మెస్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఓయు విద్యార్థులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రీసెర్చ్ స్కాలర్స్ కు, స్టూడెంట్స్ కు ప్రతి నెల ముఖ్యమంత్రి ఫెలో షిప్ ఇవ్వాలని, ఓయూ విద్యార్థుల స్కాలర్షిప్‌ను డబుల్ చేయాలనీ డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో కోర్సు ఫీజులు, ఎగ్జామినేషన్ ఫీజులు తగ్గించాలన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు విడుదల చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. ఓయు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి , విద్యార్థుల సంక్షేమం కోసం, స్టూడెంట్స్ ఎజెండా అమలు కోసం జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ దశల వారీ ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. విద్యావేత్తలను, ప్రజా పతినిధులను, రాజకీయ పార్టీలను కలిసి ఓయూ విద్యార్థులకు మద్దతు కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటేష్, ఎస్.అంజి, జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు క్రాంతి, తిరుపతి, మధు, విజయ్, మేనక, గాయత్రి ,రమ్య, సింధు, వర్షిణి,బాలకృష్ణ,పవన్,అక్బర్, నితిన్, సతీష్, లోకేష్, సదానందం, భాను ప్రకాష్, నూతన్, అశోక్,కార్తీక్,చందు, వినీల్, హర్షిణి, స్వప్న, ప్రణీత, నవ్య తదితరులు పాల్గొన్నారు.



### బారతీయ మజ్దూర్ సంఘ్

## డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఘనవిజయం

ఏ ఎం న్యూస్ ఓయూ:



BMS కనివిని ఎరుగని రీతిలో ఘనవిజయం. సాదించింది. BMS కార్మికులకు చేసినటువంటి పనులను గుర్తించి 14 సంవత్సరాల తరువాత కూడ 4 అగ్రిమెంట్ల చేసిన కార్మికుల మధ్యలో ఎలాంటి వ్యతిరేకత లేకుండా (BRT U) పైన 11 ఓట్లు మెజారిటితో ఘన విజయం సాదించింది. కార్మికులకు మెరుగైన అగ్రిమెంట్స్, కార్మికుల సంక్షేమ ఫలితాలు, కార్మికుల హక్కులు కాపాడడం వలన కార్మికులు BMS కు తిరుగులేని పట్టం కట్టడం జరిగింది. రాబోవు కాలంలో కార్మికులకు మెరుగైన ఒప్పందం చేసి కార్మికుల పక్షాన ఎల్లవేళల ఉంటామని BMS తెలియచేసింది. ఈ సంబరాలలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, ఇతర బిజెపి నాయకులు. విజయం సాధించిన సభ్యులు యాదగిరి, సంపత్, జల్లా సతీష్, కదీర్, వెంకటయ్య, సాధయ్య , మహేష్ ఆగయ్య పున్నమి వెంకటేష్ దశరథ్, జహంగీర్ ప్రకాష్ విజయ్ కుమార్, శ్రీకాంత్, బిక్షపాతి బాలరాజ్ భాగ్య, ఎసమ్మ, అరుణ, భాగ్యమ్మ,అభిషేక్,అనురాధ,రమ, స్వరూప,నాగమణి,ఆండాల్, లక్ష్మీ పాల్గొన్నారు.

### మాణిక్యేశ్వరి నగర్‌లో ఘనంగా దివంగత మాజీ

## భారత ప్రధాని ఇంద్ర గాంధీ జయంతి ఉత్సవాలు..

ఏ ఎం న్యూస్ ఓయూ:



తార్నాక డివిజన్ మానికేశ్వరి నగర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత భారత దేశం మాజీ ప్రధాని ఇంద్ర గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదం సంతోష్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలదీసి నివాళులర్పించారు.. అనంతరం ఆదం సంతోష్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా బీదవారికి చీరల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.. కాంగ్రెస్ పార్టీ అయామ్ లోనే బీదవారికి న్యాయం జరుగుతుందని వారికి ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట ఇస్తుందని ఆదం సంతోష్ ధీమా వ్యక్తం చేశారు. బ్రహ్మాజీ,అనిల్ కుమార్, కే నరసింహ, జీ వెంకటేష్,వరికుప్పల రవి,వరదరాజు తదితరులు పాల్గొన్నారు...

## లాలాపేట్ చౌరస్తాలోని ప్రజాకవి ఆంధ్ర శ్రీ దశదినకర్మ

ఏ ఎం న్యూస్ ఓయూ:




లాలాపేట్ చౌరస్తాలోని ప్రజాకవి ఆంధ్ర శ్రీ దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా నివాళి అర్పించడం జరిగింది. అనంతరం ఘట్కేసర్ లోని డిజిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన అందెశ్రీ సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మున్నా అనిరుద్, మాజీ సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఈ రవి మరియు వినోబా నగర్ యూత్ అసోసియేషన్ నాయకులు బోట్ల నరేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – మౌలాలి ఫైర్ స్టేషన్ ఆఫీసర్

ఏ ఎం న్యూస్ ఓయూ:



మౌలాలి ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం తార్నాకలోని పల్లవీ కిడ్జ్ స్కూల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫైర్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి మాట్లాడారు. అగ్నిప్రమాదాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వెంటనే 101 నెంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలనీ సూచించారు. అన్ని స్కూల్స్, కాలేజీ, అపార్టుమెంట్లలో తప్పకుండా ఫైర్ సేఫ్టీ సిస్టమ్ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రధానంగా ఇంట్లో వంట చేసేటప్పుడు సంభవించే అగ్ని ప్రమాదాన్ని ఏవిధంగా అదుపు చేయాలో చూపించారు. దీంతో పాటుగా పాత కాలం నాటి విద్యుత్ వైర్లతో సంభవించే అగ్ని ప్రమాదాలపై తీసుకొవాల్సిన జాగ్రత్తను వివరించారు. ఈ కార్యక్రమంలో మల్క కొమురయ్య పల్లవీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్సిస్టిట్యూటషన్స్ తార్నాక బ్రాంచ్ హెడ్ పరోమితరాయ్ చౌదరీ, డైరెక్టర్ ఎ. సుశీల్ కుమార్ తదితరులున్నారు.

## ఇందిరా నగర్ బి కాలనీలో జిహెచ్ఎంసి ఫాగింగ్ పనులు..

ఏ ఎం న్యూస్ ఓయూ:
లాలాపేటలోని ఇందిరా నగర్ బి కాలనీలో జిహెచ్ఎంసి ఫాగింగ్ పనులు పూర్తయ్యాయి. జిహెచ్ఎంసికి ధన్యవాదాలు. పంపినవారు: నేతికర్ మహేష్ భాయ్ ఖాతిక్ అధ్యక్షురాలు ఇందిరా నగర్ బి కాలనీ, ప్రజా శ్రేయోభిలాషి ప్రజల మనిషి, తార్నాక డివిజన్

